
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు నంద్యాల
శనివారం| 23 ఆగస్టు 2025
పేజీలు 8



# శ్రీశైలం డ్యాం భద్రతపై
# అక్టోపస్ దళం రెక్కీ

- డీఎస్పీ రంగబాబు నేతృత్వంలో డ్యాం పరిశీలన
- డ్యాం భద్రతపై నేడు మాక్ డ్రిల్



ఆక్టోపస్ టీంకు సూచనలు చేస్తున్న డీఎస్పి రంగబాబు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యాం భద్రతపై ఆక్టోపస్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ టీమ్ శుక్రవారం రెక్కీ నిర్వహించారు.ఆక్టోపస్ ఏపీ మంగళగిరి డీఎస్పీ రంగబాబు నేతృత్వంలో 40 మంది పైగా ఆక్టోపస్ టీమ్ డ్యాం,గ్యాలరీ తదితర పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామ చంద్రమూర్తి, ఈఈ వేణుగోపాల్ రెడ్డి,ఇంజనీర్లు అడిగి డ్యాం వివరాలను సేకరించారు.శ్రీశైలం జలాశయం భద్రత.. తీవ్రవాదుల కదలికలు గమనిస్తూ అనుకోకుండా జలాశయం పై తీవ్ర వాదులు చొరబడితే వారి చెర నుంచి అధికారులను,వ్యక్తులను ఎలా కాపాడుకోవాలనే అంశంపై తీవ్రవాదుల చర్యలను ఎలా ఎదురుకోవాలనే ప్రక్రియను రియల్గా అత్యాధునిక ఆయుధాలతో.. చాకచక్యంగా ఉగ్రవాదులను ఎలా మట్టు పెట్టాలి..వారి చెరలో చిక్కుకున్నవారిని ఎలా విడిపించాలి

మిగతా 2లో



రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కంబదహాల్ గ్రామస్తులు



కంబదహాల్ వద్ద బోల్తాపడ్డ పత్తి ఆటో

# ప్రజల ప్రాణాలకు
# రక్షణ ఏది..?

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో శుక్రవారం గ్రామస్థులు రోడ్లు బాగు చేయాలనీ రోడ్లను నిర్భందించారు. ఎప్పుడో 30 ఏండ్ల కింద బస్సులు ఆపడం లేదని గ్రామాలలో ఎద్దుల బండ్లు,మొద్దులు రోడ్డుకు అడ్డంగా పెట్టి బస్సును అపుకుని ప్రయాణించిన సందర్భాలు గతంలో చూశాము.కానీ అందుకు భిన్నంగా రోడ్లు బాగుచేయాలనీ శుక్రవారం కంబద హాల్ గ్రామస్థులు బస్సులను, ఆటోలను, మోటార్ వాహనాలను అపి రోడ్డుకు అడ్డంగా నిలబడి కొంతసేపు నిరసన తెలియజేశారు.

మిగతా 2లో

- గుంతలను పూడ్చి.. ప్రజల ప్రాణాలను కాపాడండి..!
- కంబదహాల్‌లో రోడ్డు దిగ్బంధం చేసిన గ్రామస్తులు
- రోజుకు వేలమంది ప్రాణాలతో ప్రయాణం..!
- వందల మంది పడిలేస్తున్న దుస్థితి
- పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు.. భారీగుంతలమయం..
- మండలంలో కనపడని ఆర్అండ్‌బి శాఖ అధికారులు



నీటి మడుగులుగామారిన రోడ్డు

# నాటి ఆచారాలు..శ్రీ గుంటిరంగస్వామి శ్రావణోత్సవాలు



రథోత్సవంకు సిద్ధంగా ఉన్న రథం

- తొలి సోమవారం తుంగభద్ర జలాలతో అభిషేకం
- చివరి శనివారం స్వామి వారి మహారథోత్సవం
- వెంకటాపురం కాలనీలో భక్తిభావనకు నిజరూపదర్శనం
- గుండుకే వెలిసిన మునీశ్వరులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నాటి ఆచారాలతో శ్రావణమాస శోభకు ఎంతో భక్తి భావనకు నిదర్శనంగా నిలిచింది.. శ్రీ గుంటిరంగస్వామి ఆలయం.. శ్రావణం ఆరంబంలోనే తొలి సోమవారం వచ్చిందా ఇంటో ఉన్న మరుణాయాదాలు బయటకు తీస్తారు.. వాటిని పూలతో ముస్తాబు చెయ్యడం.. ఇంటింటి నుండి ఇత్తడి, రాగి బిందెలతో పెద్ద ఎత్తున గ్రామంలోని యువకులు కేరింతలు వేస్తూ నందవరం మండలంలోని గంగవరం దగ్గర తుంగభద్ర జలాలకు పూజలు చేపట్టి నదీజలాలతో ఊరేగింపుగా గుంటిరంగస్వామి ఆలయం చేరుకుంటారు. అంతలోనే ఆలయం ముందు భక్తులు శాష్టాంగా నమస్కారాలతో స్వామాల వారిని కోర్కెలు కోరుకుంటు ఉండగా నదీజలలతో వచ్చిన యువకులు వారిని దాటుకుంటూ పోయి స్వాముల వారు స్వయంభుగా వెలసిన మూలవీరాట్‌కు జలాబిషేకం చేపడతారు.ఇలా చెయ్యడంతో పుష్కలంగా వానలు కురిసి సమృద్ధిగా పంటలు చేతికి అందుతాయని నానుడి..

మిగతా 2లో



గుండుకు స్వయంభు వెలసిన శ్రీ రంగస్వామి

### పారిశ్రామిక రంగంలో గణనీయ ప్రగతి సాధించిన
# కర్నూలు జిల్లా

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



6 లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

# తాళాలు తెరుచుకునేదెన్నడూ..?

- పశు వైద్యులు ఎప్పుడు వస్తారో..ఎక్కడికి వెళ్తారో తెలియడం లేదు..!!
- గాలికుంటు వ్యాధులతో గొర్రెలు ,మేకలు విలవిల
- అందుబాటులో లేని పశువైద్యం..!



పశువైద్యశాల తలుపులకు తాళాలు వేసిన వైనం

2 లో

పుల్లగుమ్మి గ్రామంలోని పశువైద్యశాల

### ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు
# తరలిస్తే కఠిన చర్యలు

- రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.

మిగతా 2లో



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**బుధవార్‌పేట శాఖ, కర్నూలు జిల్లా**

స్వాధీనత ప్రకటన {సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 లోని రూల్8(1)} (స్థిరాస్తి నిమిత్తం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3తో చదవబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవార్‌పేట శాఖ, కర్నూలు అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 21.06.2025 తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం రూ. **31,47,787.45** (ముప్పయి ఒక్క లక్షల నలభై ఏడు వేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయల నలభై అయిదు పైసలు) చెల్లించ వల్సిందిగా

దరఖాస్తుదారు(రుణం 1కి) 1ఏ). శ్రీ **వి.కార్తీక్ కుమార్** (దరఖాస్తుదారు) తండ్రి:శ్రీ వి.సురేష్ బాబు, ఫ్లాట్ నెం. 1,44-16-డి-1-సి, టిజివి నగర్, కార్తీక్ హాస్పిటల్ ప్రక్కన, సుంకేశుల రోడ్డు, కర్నూలు - 518002. సెల్ నెం. 8919196945

దరఖాస్తుదారు(రుణం 1కి) 1బి). శ్రీమతి వైవివి శిరీష (సహ-దరఖాస్తుదారు) భర్త: **వి.కార్తీక్ కుమార్** ఫ్లాట్ నెం. 1,44-16-డి-1-సి, టిజివి నగర్, కార్తీక్ హాస్పిటల్ ప్రక్కన, సుంకేశుల రోడ్డు, కర్నూలు - 518002 సెల్ నెం. 9398989935 వారిని కోరారు.

రుణగ్రహీత సదరుమొత్తం వెనుకకు చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్8తో చదవబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొన్న ఆస్తిని దిగువ సంతకం దారు **22.08.2025వ** తేదీన స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా రుణగ్రహీతలకు నోటీసు ద్వారా, ప్రజానీకానికి సాధారణంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా రుణ గ్రహీతల నుండి బకాయి ఉన్న మొత్తం రూ. **31,47,787.45** (ముప్పయి ఒక్క లక్షల నలభై ఏడు వేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయల నలభై అయిదు పైసలు), మరియు దానిపైన వడ్డీ రాబట్టుకొనుట కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హక్కుకు లోబడి ఉంటాయని రుణ గ్రహీతలను ప్రత్యేకించి, ప్రజానీకాన్ని సాధారణంగా ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునేందుకు లభ్యమగు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) లోని ఏర్పాట్లను గమనించ వలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరాలు:** ప్రాథమిక/కొల్లెటరల్ సెక్యూరిటీలు: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో, కర్నూలు నగర పాలక సంస్థ హద్దులలో, మామిదాలపాడు గ్రామం (గతంలో స్టాంటన్ పురం గ్రామ పంచాయితి) సర్వే నెం. 116లో ఖాళీ స్థలంలో భాగంగా 'మాలో హైట్స్' నివాస అపార్ట్‌మెంట్ లో 1372.6 చ.గజాల మొత్తం స్థలంలో 30 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటాతో సూపర్ బిల్టప్ ఏరియా 1035 చ.అ (కామన్ ఏరియాతో కలిపి)తో 2వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 206 ఆస్తి యావత్తు. ఇది **వి.కార్తీక్ కుమార్** S/o శ్రీ వి.సురేష్ బాబుకు చెందినది.

మాలో హైట్స్ అపార్ట్‌మెంట్ ప్రదేశం మరియు సరిహద్దులు: తూర్పు: ప్రతిపాదిత 60 అడుగు వెడల్పు రోడ్డు, పశ్చిమం: 30 అడుగు వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇతరుల భూమి: దక్షిణం: ఇతరుల భూమి.

రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.206 ప్రదేశం మరియు సరిహద్దులు:తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నెం. 201, పశ్చిమం : ఓపెన్‌టుస్కై, ఉత్తరం: ఓపెన్‌టుస్కై, దక్షిణం:డెక్ట్, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.205. సేల్ డీడ్ నెం 8559/2023 తేదీ: 22.06.2023.

తేదీ: 22.08.2025, ప్రదేశము:కర్నూలు అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ప్రజల ప్రాణాలకు రక్షణ ఏది..?

(మొదటి పేజి తరువాయి)

ముప్పై ఏండ్లకింద వేసిన రోడ్డు ఆధ్వానా స్థితిలో భారీ గుంతలుగా మారి మాడుగులను తలపిస్తున్న ఆర్అండ్బి వ్యవస్థ కనీసం మరమ్మత్తులు చేయక పోగా పర్యవేక్షణ లేకుండా పోయింది. బెళగల్ టూ ఎమ్మిగనూరు రూట్లో ప్రయాణం అంటే ఒక్క నరకంలాగా మారిందని అందుకు ప్రత్యక్షమయం రూటులో ప్రయాణాలు సాగిస్తున్న పరిస్థితి దాపూరించింది.రాను రాను వ్యవ స్థలు బాధ్యత మరచి ప్రజల, వాహనదారుల ప్రాణాలను అరించే విధంగా పనిచేస్తున్నాయి.కంబదహాల్ గ్రామంలో ఆర్అండ్బి రోడ్డు మరీ అద్వానంగా పెద్ద పెద్ద మడుగులు ఏర్పడి రోజు వందల మంది వాహనదారులు బురద గుంతలోపడి రక్త గాయలతో వెళ్తున్న సందర్భాలు నిత్యం కనిపిస్తున్నాయి. ఇలా మనుషులే కాదు పత్తి లోడుతో వెళ్తున్న ఆటోలు,మిరప లోడుతో వెళ్తున్న బోలేరోలు,ఉల్లిలోడుతో వెళ్తున్న లారీ, ట్రాక్టర్ ఇలా ఇక్కడ బురదలో కురుకపోయి, కిందపడిన ధాన్యం నీటిలో తడిసి నష్టం పోయిన రైతుల బాధలు ఎందరివో, మొన్నటికి మొన్న మూడేళ్ళ పాపతో వెళ్తున్న వాహన దారుడు కిందపడి బురదలో కురుకపోయినా చిన్నారి ఆపస్మరక స్థితిలో ప్రాణప్రాయ స్థితిలో కొట్టుమిట్టడుతూ హాస్పిటల్ వెళ్లేదారిలో మృతి చెందిన ఘటన జరిగిన ఆర్ అండ్బి అధికార యంత్రంగం గుంతలు పూడ్చే చర్యలు చేయకపోయడం గ్రాస్తులను కలచి వేసింది.దీనితో గ్రామస్థులు ఒక్కసారిగా రోడదెక్కల్సిన పరిస్థితి ఏర్పడింది.అందులో భాగంగాశుక్రవారం కంబదహాల్ గ్రామస్థులు, యువత అందరు రోడ్డుకు అడ్డంగా నిలబడి ప్రభుత్వ యంత్రంగానికి, ఆర్అండ్బి అధికారులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు.కనీసం ఇప్పుడైన ఆర్అండ్బి అధికారులు, ప్రభుత్వ వ్యవస్థలు మేల్కొని బాధ్యతయుతంగా బెళగల్ వయా ఎమ్మిగనూరు రోడ్డును నిర్మాణం చేపట్టి ప్రజల, వాహనదారుల ప్రాణాలను కాపాడాలని కంబదహాల్ గ్రామస్థులు, యువత, వాహనదారులు పేర్కొన్నారు.

# నాటి ఆచారాలు ..శ్రీ గుంటిరంగస్వామి శ్రావణోత్సవాలు

(మొదటి పేజి తరువాయి)

ఇలా శ్రావణమాసం చివరి శనివారం కూడా కాలనీ వాసులే కాక పట్టణంలోని 33 వార్డుల్లోని భక్తులు తండోపతండాలుగా తరలిరాగ ఉత్సవమూర్తిగా శ్రీ గుంటిరంగస్వామి దర్శనం భక్తులకు కనువిందు చేస్తుంది. ఎంతో మహిమానితులు అయిన మునీశ్వరులు మునిరంగస్వామి స్వయంభుగా గుండుకు వెలిసినందుకు గుంటి రంగస్వామిగా భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచారు. స్వామి వారు తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో స్వయంభుగా వెలిసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి సంచారం చేస్తూ మునీశ్వర్లు రంగస్వామి వెంకటాపురం కాలనీలో కొలువైనట్లు పెద్దలు తెలుపుతున్న విషయం .. ఇలానే అయన రాజాపురం, నాగులదిన్నె, తంగడదోన. గోనెగండ్లకు చేరుకున్నట్టు చరిత్ర నెలకుంది. ఇక్కడ శ్రావణమాసంలో భక్తులు నియమనిష్టలతో

కోర్కెలు కోరుకుంటే అవి నెరవేరితీరుతాయని నమ్మకం ..



శ్రావణ తొలి సోమవారం తుంగజలాలతో మొక్కులు ( ఫైల్ )

# శ్రీశైలం డ్యాం భద్రతపై అక్టోపస్ దళం రెక్కీ

(మొదటి పేజి తరువాయి)



డ్యాం పరిసరాలను పరిశీలిస్తున్న ఆక్టోపస్ టీం

అనే దానిపై ఆక్టోపస్ దళం శనివారం మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. అలాగే డ్యాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజేష్,పోలీస్ ఎస్ఐ సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మానవతా స్వచ్చంధ సేవా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్బంగా శుక్రవారం నగరంలోని కెవిఆర్ కాలేజ్ నుండి ఐదురోడ్ల జంక్షన్ వరకు విద్యార్థినీలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, ఉత్తమ సమాజ నిర్మాణమే మానవతా ధ్యేయం, ప్రపంచ శాంతి కోసం కలిసి నడుద్దాం అనే నినాదాలతో ర్యాలీలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, ప్రోగ్రాం కమిటీ అధ్యక్షులు యుగంధర్ శెట్టి, సివి రమణ, మనోహర్‌రెడ్డి, శివశంకర్, డాక్టర్ ఎం శివారెడ్డిలు మాట్లాడుతూ వెంకటరమణ కార్యాలయంలోని డిప్యూటీ సిఎం కార్యాలయం పక్కన తమ మానవతా సంస్థ కార్యాలయం ఉందని ఎవరైనా చనిపోయినప్పుడు వైకుంఠ రథం కానీ, ఫ్రీజర్ బాక్సు కావాలంటే ఉచితంగా అందచేస్తామన్నారు. గత కొన్నేళ్లుగా ప్రజలకు తమవంతు సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థినీలతో సమాజ సేవ కోసం తమవంతుగా ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, మనోహర్ రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ భవాణి శంకర్, భాను ప్రకాష్, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్, టీచర్ స్టాఫ్, సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# తాళాలు తెరచుకునేదెన్నడూ..?

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** గ్రామీణ ప్రాంతాలలోని పశువులు, గొర్రెలు, మేకలు ఇతర జంతుజాలం వ్యాధుల భారిన పడిన సమయంలో సుదూర ప్రాంతాలలో ఉన్న మండల కేంద్రాలకు వెళ్ళాల్సిన సమయంలో పశువులు మృత్యువాత పడుతాయన్న ముఖ్య సదుద్దేశ్యంతో ప్రభుత్వాలు గ్రామ పంచాయితీ పరిధిలలో ఒక పశువైద్యశాలను ఏర్పాటు చేశారు. దీనిద్వారా పశువులు వ్యాధిబారిన పడిన సమయంలో పంచాయితీ పరిధిలో ఉన్న పశు వైద్యశాలకు వెళ్ళి సరైన సమయంలో పశువులకు వైద్యం అందించి వాటిని కాపాడుకోవచ్చు. కాని కొందరు పశువైద్యుల నిర్లక్ష్యమో లేక అలసత్వమో తెలియడం లేదుగానీ, కొన్ని పశువైద్యశాలల తలుపులకు ఉన్న తాళాలు ఎప్పుడు తెరుచుకుంటాయో, అక్కడి పశువైద్యులు ఎప్పుడు వస్తారో, వచ్చినా ఎక్కడికి వెళ్తారో అర్థంకాని గందరగోళంలో గ్రామ ప్రజలు, పశువుల యజమానులు ఉండిపోయారు. పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో పశువైద్యశాల తలుపులకు తాళాలు తెరచుకోకపోవడంతో గ్రామంలోని పశువులు, గొర్రెలు, మేకలు తీవ్ర అనారోగ్యాలకు గురైన సమయంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. దీంతో పశువులకు వైద్యం అందించాల్సిన పశువైద్యాధికారులు గ్రామంలోని పశువైద్యశాలకు ఎప్పుడు వస్తారో, ఎక్కడికి వెళ్తారో కూడా గ్రామ ప్రజలకు, పశువుల యజమానులకు అర్థంకాని పరిస్థితి. దీంతో గ్రామంలో పశువులయు వైద్యం అందడంలేదు. అలాగే ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గొర్రెలకు, మేకలకు గాలికుంటూ వ్యాధి సోకుతుంది. దీంతో వాటికి వైద్యం అందక కొన్ని జీవాలు మృత్యువుకు దగ్గరౌతున్నాయి. జీవాలు చనిపోతుండడంతో జీవాల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నామంటూ వాపోతున్నారు.

కావున జిల్లా స్థాయి పశువైద్యశాల అధికార యంత్రాంగం కాస్త పుల్లగుమ్మి పశువైద్యశాల తలుపులు సమయానికి తెరచుకునేలా చర్యలు తీసుకొని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పశువైద్యశాల అధికారులు, సిబ్బందిపై తగినచర్యలు తీసుకొని పశువులు, గొర్రెలు, మేకల ప్రాణాలను కాపాడాలంటూ గ్రామస్తులు, పశువుల యజమానులు కోరుతున్నారు.

# ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రైతులకు యూరియా సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, మార్క్‌ఫెడ్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు యూరియా సరఫరాలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని రైతులు అవసరం మేరకు యూరియా వాడాలన్నారు. గత సంవత్సరం రైతులకు యూరియా ఎంత అవసరమో ఈ ఏడాది అంతకుమించి యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు రబీ సీజన్‌కు యూరియా రాదమో అనే అపోహ పడరాదని ఏ సీజన్‌కు సంబంధించిన యూరియా ఆ సీజన్‌కు తప్పకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగిందని రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్‌ఫెడ్‌కు 50 నుంచి 70శాతం ఎరువుల కేటాయింపు పెంచడం జరిగిందన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# స్పందించిన అధికారులు

## – వెలిగిన వీధి దీపాలు



కొత్త విద్యుత్ దీపాలను అమర్చుతున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** తుమ్మల పెంటలో వెలగని వీధిదీపాలు అనే శీర్షికతో అధికారులు స్పందించి వెంటనే వెలగని వీధి దీపాలను గుర్తించి వాటిస్థానంలో కొత్త దీపాలను అమర్చడం జరిగింది. గత కొన్ని రోజులుగా వెలగని వీధి దీపాలతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని సూర్య దినపత్రికలో వెలగని దీపాలు అనే శీర్షికతో వార్త ప్రచురించడంతో గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. గ్రామ ప్రజలు సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# పదిలక్షల చేపపిల్లలు నీటిలోవిడుదల

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

సి.బెళగల్ చెరులో పదిలక్షల చేపపిల్లలను శుక్రవారం మత్స్యకారులు విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజమండ్రి, తెలంగాణ ప్రాంతాల నుండి చేప పిల్లలను కొనుగోలు చేసి చెరువులో విడుదల చేసి అనంతరం ఆరు నెలలపాటు పెంచి అనంతరం వేట సాగించి తద్వారా మత్స్యకారులు ఆదాయం పొందుతూన్నామని అందులో భాగంగా శుక్రవారం చేరువులో పదిలక్షల చేపపిల్లలను వదిలామని మత్స్యకారులు వెంకటేష్, కృష్ణ,రంగన్న, ఉసెన్ తదితరులు తెలిపారు.

# ఎమ్మెల్యే బుడ్డాపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దాడులు, దౌర్జన్యాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డ వైసీపీ నేతలు
- ఎమ్మెల్యే పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాకు వినతిపత్రం అందించిన వైసీపీ శ్రేణులు
- విలేఖరుల సమావేశంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రామిరెడ్డి



ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాకు వినతిపత్రం అందిస్తున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, వైసీపీ శ్రేణులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన కూటమి ప్రభుత్వ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అటవీ శాఖ అధికారులపై చేసిన దాడులు, దౌర్జన్యాలపై వైసీపీ నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. చట్టానికి ఎవ్వరూ చుట్టం కాదని, ఎంతటి వారైనా తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అయినా క్షమించే ప్రసక్తేలేదని, చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని సాక్షాత్తు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చెప్పిన మాటలు బూటకం అని మరోసారి రుజువయిందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన అటవీ అధికారులు రాములు నాయక్, గురువయ్యలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తప్పతాగి వారిని రాత్రి 10 గంటల నుంచి 2 గంటల వరకు అటవీ శాఖకు చెందిన వారి వాహనంలో తిప్పుతూ వారిని కొడుతూ దుర్భాషలాడుతూ హింసించడం ఎంతో దుర్మార్గమైన చర్యలని, ఎమ్మెల్యే బుడ్డా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రామిరెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, శ్రీశైలం నియోజకవర్గ ఇన్‌చార్జి శిల్పా భువనేశ్వరరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నంద్యాల పద్మావతినగర్‌లోని శ్రీశైలం నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దౌర్జన్యాలు, ఆగడాలపై తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాను కలిసి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, మరోసారి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని వైసీపీ నేతలు వినతిపత్రం అందజేశారు. అలాగే జిల్లాలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, ఎరువులను టీడీపీ గోడౌన్‌లలో ఉంచుకొని కేవలం టీడీపీకి చెందిన వారికే అందిస్తున్నారని, రైతన్నలకు ఎరువులను అందించి తగిన న్యాయం చేయాలని కోరుతు డీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా తప్పతాగి రాత్రి 10 గంటల ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ అధికారిపై దాడి చేసి దుర్భాషలాడుతూ 4 గంటల పాటు వారిని అటవీ శాఖ వాహనంలో ఎక్కించుకొని హింసించిన ఘటనపై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం, డిప్యూటీ సీఎంలు ఒకప్పుడు మాట ఇచ్చారని, గిరిజన సామాజిక వర్గానికి చెందిన అటవీ అధికారులపై దాడి చేసిన టీడీఈ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఈ ఘటనపై విచారణ చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని, అలాగే బనగానపల్లె వినియోజకవర్గంలో ఇటీవల శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సోదరుడు బీసీ భూపాల్‌రెడ్డి ఎఆర్ కానిస్టేబుల్‌పై చేయిచేసుకోవడం జరిగిందని, వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సివిల్, ఏపిఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 25, 26వ తేదీల్లో ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ఏపిఎస్పీ 2వ బెటాలియన్ పోలీస్ పెరెడ్ గ్రౌండ్‌లో ఎస్‌సిటి కానిస్టేబుళ్ల ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, ఎస్‌సిటి సివిల్, ఏపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్థులు ఈ నెల 25న సివిల్ పోలీసులు 26వ తేదీన ఏపీఎస్‌పి పోలీసులు నగరంలోని జిల్లా పోలీస్ (కొండారెడ్డి బురు జు దగ్గర)కార్యాలయంలో ఉదయం 10గంటలకు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్లికేషన్‌తో జతపరిచిన అన్ని దృవపత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయి ంచిన 3సెట్ల జిరాక్స్ కాపీలను, 4 ఫోటోలు తీసుకుని రావాలన్నారు.

## టిబి వ్యాధిపై ఉన్న రుగ్మతను తీసివేయాలి




టిబీ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలు టిబీ వ్యాధిపై ఉన్న మానసిక రుగ్మతను తీసివేయాలని వైద్యాధికారి డా. శైలేష్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కల్లూరు పిహెచ్‌సి పరిధిలోని చెట్లమల్లాపురం గ్రామంలో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. శైలేష్ మాట్లాడుతూ రెండువారాలకు మించి జ్వరం, దగ్గు, పొగ, మద్యం తాగువారికి, 60ఏళ్లు పైబడిన వారికి టిబీ గళ్ల పరీక్షలు, ఎక్సరేలు చేయించాలన్నారు. గ్రామంలో టిబీ వ్యాధిని జయించిన వారితో వారి అనుభవాలను ప్రజలతో పంచుకున్నారు. నిరుపేద టిబీ రోగులకు గ్రామ స్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ భార్గవి, పిహెచ్‌ఎన్ నారాయణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ సంపత్ కుమార్, సత్యం, మంజుల, టిబీ సూపర్‌వైజర్ నిషిత్, ల్యాబ్ సూపర్‌వైజర్ ఇమ్రాన్, హెల్త్ అసిస్టెంట్ హీరాలాల్, ఎంఎల్‌హెచ్‌పి శ్రీలత, ఆరోగ్య కార్యకర్త నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ కుల ధృవీకరణ అందిస్తాం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లోని ప్రతి ఒక్కరికి కుల ధృవీకరణ పత్రాలను అందేం దుకు సుమటో క్యాస్ట్ వెరిఫికే షన్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తహశీల్దార్ రత్నరాధిక అన్నారు. శుక్ర వారం పట్టణంలోని వార్డుల తో పాటు మండలంలోని గ్రామా ల్లో సచివా లయాల పరిధిలో రెవెన్యూ అధికారులు కుల ధృవీకరణ లేని వారి గురిం చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రత్న రాధిక మాట్లా డుతూ రాష్ట్రంలో ఇంత వరకు కుల ధృవీకరణ పత్రాలను లేని వారికి కుల ధృవీకరన పత్రాలను అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా రెవెన్యూ అధికారులు ఆయా సచివాలయ పరిధిలోని గ్రామ, వార్డుల్లో పర్యటిస్తు కుల ధృవీకరణ పత్రాలు లేని వారి వివరాలు సేకరిస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఇళ్ళ వద్దకు వచ్చినప్పుడు కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చేం దుకు అవసరమైన ఆధార్ కార్డు, బియ్యం కార్డు, టిసి, పాతకుల ధృవీక రణ పత్రం ఉంటే ఇవ్వాలని అన్నారు. రెవెన్యూ అధికారులకు ప్రజలు సహకరించి ప్రతి ఒక్కరు కుల ధృవీకరణ పత్రాలు పొందాలని కోరారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**– పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలి**

**– సిఐ గంగాధర్**



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం సిఐ మాట్లాడుతూ, ఆస్పరి మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి ఏర్పాటు చేసుకొనే మండపం నిర్వాహకులు ప్రతి ఒక్కరూ కూడ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వినాయక భక్తీ బృందాలు పాటించాలన్నారు. రహదారులకు అడ్డం లేకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ వైర్లు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం వచ్చినప్పుడు వినాయక మండపం లోపలికి నీల్లు పోనివ్వకుండా ఉండాలని, మండపం వద్ద ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పెద్ద మనుషులు తప్పనిసరిగా ఉండాలని, వినాయక మండపం వద్ద ఏలాంటి డ్యాన్సులు, డిజేలకు అనుమతులు లేవన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల వద్దకు ఈతరాని వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదన్నారు. నిబంధనలను పాటించనివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గురజాల శ్రీ రామలింగేశ్వర ఆలయంలో చోరీ

**– రూ.25 విలువచేసే యాంపిల్‌ఫైర్ ఎత్తుకెళ్లిన దుండగులు**

**– పురాతన ఆలయానికి నిఘానేత్రలు కరువు**



దొంగలించిన యాంపిల్ఫైర్ దగ్గర మిగిలిన విద్యుత్ పరికరాలు

**నందవరం , మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురజాల రామలింగేశ్వర ఆలయంలో గురువారం రాత్రి దొంగలు పడ్డారు. ఆలయం తాలాలు కోసేసి ఆలయంలో భక్తిగీతాలు ఆలపించేందుకు, ఏదైన ఉపన్యాసాలకు ఉపయోగించే విద్యుత్ యాంపిల్ ఫైర్‌ను దుండగులు దొంగలించినట్టు గ్రామస్తుల నుండి సమాచారం. దాని విలువ దాదాపు 25 వేల రూపాయలు ఉంటుందని తెలుపుతున్నారు. పురాతన ఆలయంలో చోరిలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారు అనే ఆరోపణలు దేవాదాయశాఖ అధికారులు భూజాన మోయ్యకతప్పడం లేదు. ఆలయ చరిత్ర ఘనం.. ఆదాయం మరింతగా పెరిగినా ఆలయ అభివృద్ధికి నోచుకోకపోవడమేకాక భక్తులు కానుకలుగా అందించిన వస్తువులకు దొంగల బెడద తప్పడంలేదు.. లక్షల్లో ఆదాయం ఉన్నా ఇంత పురాతన ఆలయానకి నిఘానేత్రాలు ఏర్పాటు చెయ్యలేదన్నట్టు సమాచారం. గత కొంత కాలం నుండి దేవాలయాల భద్రత దృష్ట్య సిసి కెమెరాలు ఏర్పాటు అనే నిబంధనలు అధికారులు గాలికి వదిలిన నేపద్యంలోనే ఇలాంటి చోరీలు జరుగడం తద్యంగా కనిపిస్తుంది.. చిన్న చిన్న ఆలయాల్లో నిఘా ఉన్నప్పటికి బుక్కరాయల కాలంలో నిర్మించిన ఆలయం కావున తుంగభద్ర నది చెంతన రెండు తెలుగురాష్ట్రాల సరిహద్దులో ఉన్నందున భక్తులు రద్దీ నిత్యం ఉంటుంది. తుంగభద్రనది అహల్లాదాన్ని పంచుకునేందుకు చుట్టపక్కల గ్రామాల వారు కూడా ఆలయ దర్శనం చేసుకోవడం రోజు ఉంటుంది. ఇలా ప్రాతకాల ఆలయాల్లో చోరీలు జరగడం నదీతీర గ్రామాల్లో ఆందోళన కలిగించే అంశం .. సమీపంలోని రాయచోటి గ్రామ సరిహద్దుల్లో ఉన్న నాగులగుడి పురావస్తు ఆదీనంలో ఉన్నా అక్కడ కూడా చోరీలు జరిగాయి.. ఇలా ఆలయాల్లో దొంగలు పడటం ఆంశాలను అదికారులు సున్నితంగా తోసివేస్తే దేవుడి ప్రతిరూపాలు కూడా దొంగల పాలు కావన్నది గుర్తుంచుకోవాలి.

## ఇంటింటికి పీవర్ సర్వే కార్యక్రమం



**దొర్నిపాడుమేజర్,న్యూస్:** దొర్నిపాడు మండలం డబ్ల్యుకొత్తపల్లె ప్రాథమిక వైద్య కేంద్రం పరిధిలోని చాకరాజువేముల గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ నేగల ఉస్సెని ఆధ్వర్యంలో ఇంటింటికి ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు , ఎ.ఎన్.ఎంల ద్వార ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం గురించి తెలుసుకొని ఎవరికైనా జ్వరం ఉంటే సంబంధిత ఎ.ఎన్.ఎంలు, మెడికల్ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తద్వార పరీక్షలు నిర్వహించి సంబంధించిన సూచనలు ఇచ్చి ఉచితంగా మందులు ఇవ్వడంతోపాటు వైద్యుల పర్యవేక్షణలో సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగానే ఫీవర్ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నేగల ఉస్సెని, ఎంపిహెఈఒ బాబయ్య, ఎం.ఎల్.హెచ్.పి షకిల, ఎ.ఎన్.ఎం మహాలక్ష్మి, ఆశా వర్కర్స్ , ప్రజలు పాల్గొన్నారు.

## టుటౌన్‌లో పీస్ కమిటీ సమావేశం



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా శుక్రవారం నగరం లోని టుటౌ న్ పోలీస్‌స్టేషన్ పరిధిలో టు టౌన్ సిఐ నాగరాజరావు పీస్ కమిటీ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భం గా సిఐ మాట్లాడుతూ ఈ నెల 27న ప్రా రంభమయ్యే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని టుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు సోదర భావంతో మెలిగి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని కోరారు. ఎస్‌ఐ సతీస్ కుమార్‌యాదవ్, పాస్టర్లు, మౌలిసాహెబ్‌లు, ఐఎన్‌టియుసి నాయకులు బతుకన్న, వెంకటేశ్వర్లు, వివిధపార్టీలనాయకులు,కార్యకర్తలు,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసేది తెలుగుదేశం పార్టీ

- కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తాం
- తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు పెద్దపీట
- అట్టహాసంగా 80-బన్నూరు సొసైటీ ప్రమాణ స్వీకారం
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త, మాండ్రలు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి



గజమాలతో ఎమ్మెల్యే గిత్తను, మాండ్రలను సత్కరిస్తున్న మండల టీడీపీ నాయకులు



ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ చైర్మన్, కమిటీ సభ్యులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** అభివృద్ధికి, రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేసే పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీయేనని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డిలు అన్నారు. జూపాడుబంగ్లా మండల కేంద్రంలో 80-బన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త, మాండ్ర శివానందరెడ్డిలు హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్టహాసంగా 80-బన్నూరు సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం ప్రారంభమైంది. అనంతరం 80-బన్నూరు సొసైటీ చైర్మన్‌గా తంగడంచె గ్రామానికి చెందిన పిక్కిలి శ్రీనివాసులు నాయుడు, సభ్యులుగా మండ్లెం గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి, తరిగోపుల గ్రామానికి చెందిన శేఖర్‌లతో 80- బన్నూరు సొసైటీ సీఈవో చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మండ్రా శివానందరెడ్డిలు మాట్లాడుతూ రైతుల కోసం, రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు పెద్దపీట వేసి వారిని గౌరవిస్తుందని వారు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని, ముందు చూపుతో ఆ నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన సమీపంలోనే స్థానిక యువతకు ఉద్యోగాల అవకాశాల కోసం ఇక్కడనే ఇండస్ట్రియల్ క్యారిడార్‌ను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వారికి సహకరించకపోవడంతో ఉద్యోగ అవకాశాలు రాలేదని వారు అన్నారు. నందికోట్కూరు నియోజకవర్గం లోని మిడుతూరు ఎత్తిపోతల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల్లో అభివృద్ధికి ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం, న్యాయం జరుగుతుందని వారు అన్నారు. నిజాయితీగా కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జుపాడుబంగ్లా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డిలు కార్యకర్తలకు చేసిన మేలులను, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ వెన్నంటి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, ఏఎంసీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి గిరిశ్వరరెడ్డి, జనసేన, బీజేపీ పార్టీ నందికోట్కూర్ల ఇన్‌చార్జిలు రవికుమార్, చల్లా దామోదర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్‌లు ముర్తుజావలి, దామోదర్‌రెడ్డి, తత్తూరు దేవాలయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, డీసీసీ కమిటీ చైర్మన్ పరమేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు బాలమద్దిలేటి, బాలయ్య, మాజీ సర్పంచ్‌లు రవికాంత్, నడిపి సోమన్న, కౌన్సిలర్ ముల్లా జాకీర్‌హుసేన్, మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాముడు, సుధాకర్, జంగాలపెద్దన్న, దేవసహాయం, రసూల్, మహిళా నాయకురాలు ప్రసన్నరెడ్డి, టీడీపీ పట్టణ మహిళా నాయకురాలు మీనాక్షిదేవి, ఆయా మండలాల మండల కన్వీనర్లు ఖాతా రమేష్‌రెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, దొరబాబురెడ్డి, గోరెసాహెబ్, శేఖర్‌గౌడ్, నాగిరెడ్డి, గోవిందరెడ్డి, హుసేనయ్య, సంజన్న, ప్రభాకర్‌రెడ్డి, షాలు, అశోక్, జమీల్, జనార్ధన్ నాయుడు, రసూల్, సుబ్బన్న, వెంకటరమణ, ఎంఆర్‌పీఎస్ నాయకులు ప్రసాద్, అధికారులు ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఏపీఎం అంబమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగేంద్ర, ఏవో కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్ర పాలకుడికి అమావాస్య ప్రత్యేక పూజలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్ర స్వామివారికి దేవస్థానం శుక్రవారం విశేష పూజలను నిర్వహించింది.కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం అవకాశాన్ని దేవస్థానం కల్పించింది.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం, కుంకుమోదకం,హరిద్రోదకం, భస్మోదకం,గంధోదకం,పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్ర స్వామివారికి అభిషేకం నిర్వహించారు.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర,పంజాబ్,కేరళ, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన భక్తులు పరోక్షసేవ ద్వారా 25 మంది ఈ విశేష పూజలను నిర్వహించుకున్నారు.

## ఆధార్ సేవలు లేక ప్రజల ఇక్కట్లు..

**సేవలు కావాలంటే పట్నం పోవాల్సిందే ..**

**సచివాలయాలలో అటకెక్కిన ఆధార్ సేవలు**




**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** చిన్నారులకు కొత్తగా ఆధార్‌కార్డుకు దరఖాస్తు చేయాలన్నా, వివిధ పథకాలు కోసం ఆధార్ ఈ కేవైసీ చేయించుకోవాలన్న ,కొత్తగా పెళ్లి చేసుకుని వచ్చినవారి చిరునామా మార్పుతో పాటు, ఆధార్‌కార్డులో తప్పొప్పుల సవరణకు బండి ఆత్మకూరు మండల ప్రజలు జిల్లా కేంద్రానికి, ఇతర మండలాలకు వెళ్లి సేవలు పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండల వ్యాప్తంగా బండి ఆత్మకూరు%-%1, సంత జూటూరు, సింగవరం సచివాలయాలలో 3 ఆధార్ సేవ కేంద్రాలు ఉండగా ఇందులో బండి ఆత్మకూరు -1 సచివాలయంలో ఏడాదిన్నర కిందట ఆధార్ కిట్ చెడిపోతే ఉన్నత అధికారులు స్పందించి గత నెలలో నూతన ఆధార్ కిట్టును సచివాలయానికి సమకూర్చారు. ఇప్పటివరకు అక్కడ ఆధార్ సేవలు ప్రారంభించకపోవడం విశేషం. సంతజూటూరు సచివాలయంలో ఆధార్ సేవల కోసం ఐరిస్ సమస్య ఉండగా వాటిని పరిష్కరించిన మండల అధికారులు ఆధార్ సేవలు ప్రజలకు అందించడంలో విఫలమయ్యారు. సింగవరం సచివాలయంలో ఆధార్ కిట్ ప్రింటర్ చెడిపోయాయని వాటి గురించి పట్టించుకునే కరువయ్యారని ప్రజలు పలు సందర్భాలలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తుండగా గత నాలుగు నెలల నుండి మండలంలో ఎలాంటి ఆధార్ క్యాంపులు నిర్వహించకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ లింకు, ఆధార్ పేరులో మార్పులు చేర్పులతోపాటు బ్యాంకింగ్ సేవలు రేషన్ కార్డు సర్వీసుల కోసం ఆధార్ సేవలు ప్రజలకు అత్యంత అవసరంగా మారాయి. ప్రస్తుత పనుల కాలంలో ఆధార్ సేవలు పొందడానికి నంద్యాల పట్టణంతోపాటు చుట్టుపక్కల మండలాలకు వెళ్లి సేవలు పొందుతున్నామని మండల అధికారులు స్పందించి బండి ఆత్మ మండల సచివాలయాలలో ఆధార్ సేవలను పునఃప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. కనీసం మండల కేంద్రమైన బండి ఆత్మకూరు సచివాలయంలో ఆధార్ సేవ లు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతు న్నారు .ఇంచార్జీ ఎంపీడీవో రామక్రిష్ణ వేణి వివరణ కోరగా బండి ఆత్మకూరు సచివాలయంలో ఆధార్ సేవలను మూడు రోజుల్లో ప్రారంభిస్తామని, సంతజూటురు సచివాలయంలో ఆధార్ గట్టు పనిచేస్తుందని అక్కడ పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ ఆధార్ పరీక్షలలో ఉత్తీర్ణకపోవడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ ఆధార్ సేవలను వేరే సచివాలయానికి మారుస్తామని తెలిపారు. సింగవరంలో ఆదర్శవలు పునః ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని ఇన్చార్జ్ ఎంపీడీవో రామక్రిష్ణవేణి తెలిపారు.

## శ్రీశైలంలో శాస్త్రోక్తంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు

- ధర్మప్రచారంలో భాగంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
- వరలక్ష్మీ వ్రతంలో ప్రత్యేకంగా చెంచు గిరిజనులకు అవకాశం
- వ్రతంలో పాల్గొన్న దాదాపు 1600 మంది భక్తులు
- పాల్గొన్న వారందరికీ చీర,రవిక వస్త్రం,తులసి మొక్క అందజేత
- వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామి,అమ్మవార్ల దర్శనం,అన్న ప్రసాదాల ఏర్పాట్లు





**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా శ్రీశైల దేవస్థానంలో శ్రావణ ఐదవ శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను శాస్త్రోక్తంగా నిర్వహించింది.ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణ మండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు చెంచు గిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది.అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 650 మంది కిపైగా చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు.దాదాపు 950 మంది ఇతరులు కూడా వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది.సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది.తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపించారు.ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికోసం వేరువేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది.అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు.చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ,చీర,రవిక వస్త్రం, పూలు,గాజులు,కంకణాలు,తులసి మొక్క,శ్రీశైలప్రభ మాసపత్రిక,మూడు రకాల ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు,డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ,ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు,ప్రజా సంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు, పలువురు పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి కె.వెంకట శివప్రసాద్ వారు మట్లాడుతూ దేవస్థాన గిరిజన చెంచు భక్తులను వ్రతాలకు ప్రత్యేకంగా ఆహ్వానించడం పట్ల దేవస్థానానికి ధన్యవాదాలు తెలిపారు.నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాలలోని దాదాపు 90 గూడెముల నుంచి సుమారు 650 మంది చెంచు భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రజలు నన్ను నేరుగా కలవండి

## – ప్రజా సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం

## – ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్రజా సంక్షేమమే మా ప్రధాన లక్ష్యమని, సమస్యలపై ప్రజలు తనను ఏ క్షణంలోనైనా నేరుగా కలవొచ్చని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ప్రజల నుండి వినతపత్రాలను ఎమ్మెల్యే కోట్ల స్వీకరించారు. అనంతరం ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కోట్లకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన వినతులను సంబంధిత ఆయా శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సంక్షేమమే తన లక్ష్యమనీ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తనను కలిసి సమస్యలను వివరించుకోవాలని, వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, పిఆర్ ఏఈ ప్రభాకర్‌రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రాజా నారాయణమూర్తి, టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాజాపీరా, బత్తుల రమేష్‌రెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, తొప్పెల శ్రీనివాసులు, ఆర్‌ఈ.నాగరాజు, నడిగడ్డ నాగేంద్ర, చల్లా వీరాంజినేయులు, గొల్ల రామ్మోహన్‌యాదవ్, మెట్టుపల్లి సుదర్శన్, గుడిపాడు వెంకటరెడ్డి, బర్మా శ్రీధర్, చల్లా అనుదీప్‌కుమార్, శ్రీకాంత్‌నాయుడు, కేపి.మద్దిలేటి, తమ్మినేని నరసింహులు, రాజశేఖర్, కొమ్మెమర్రి వెంకటరాముడు, కడితం ప్రతాప్‌రెడ్డి, ఎస్‌కె.వలి, గండికోట రమేష్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాల ఏర్పాట్ల పై సమీక్ష

## – పటిష్ట చర్యలు తీసుకోవాలి



జూట్ బ్యాగ్స్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గణేష్ ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, గణేష్ కమిటీ సభ్యులను, జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గణపతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించాలి. నంద్యాల చిన్న చెరువులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నందున అక్కడ 5 నిమజ్జన పాయింట్స్ ఏర్పాటు చేయడంతో పాటు బంద్ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారిణి, విగ్రహాలు ఏర్పాటు చేసే చోట సరిపడా లైటింగ్ ఉండేలా చూడాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య లోపం లేకుండా చూసుకోవాలన్నారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహ ఏర్పాటుకు గణేష్ ఉత్సవ్ నెట్‌లో నమోదు చేసుకోవడం ద్వారా సింగిల్ విండో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పెద్ద డిజెల ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. జెసిబి, క్రేన్స్, సరిపడా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని పూజిద్దాం...పర్యావరణాన్ని రక్షిద్దాం అనే జూట్ బ్యాగ్స్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్వో రామునాయక్, నంద్యాల ఏఎస్పీ మందాజావలి, ఆర్డీవో విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రీ వెర్ఫికేషన్ పేరుతో దివ్యాంగుల పింఛన్లను రద్దు చేయడం దారుణం

## – మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** సదరం సర్టిఫికేట్ల రీ వెర్ఫికేషన్ పేరిట కూటమి ప్రభుత్వం లక్షలాది మంది దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేసిందని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, సెప్టెంబర్ నుండి పింఛన్లు ఇవ్వడం లేదని నోటీసులు జారీ చేశారన్నారు. పూర్తిగా అంగవైకల్యం, మాటలు రాని వారిని కూడ అనర్హులుగా గుర్తించి కూటమి ప్రభుత్వం పింఛన్లు తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లెదుట వైకల్యం కనిపిస్తున్న తక్కువగా ఉన్నట్లు వైద్యులు ఏలా సర్టిఫికేట్ ఇస్తారని ప్రశ్నించారు. వైద్యులు మానవతా దృక్పదంతో ఆలోచించాలన్నారు. ఈ పింఛన్‌తోనే దివ్యాంగులు చాలా కుటుంబాలు ఆసరగా జీవిస్తున్నారని, వారి ఆవేదనను అర్థం చేసుకొని తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. లేనిపక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణదాస్, వైసీపీ నాయకులు, మండల కన్వీనర్ కారం నాగరాజు, సోమశేఖర్, బాబుల్‌రెడ్డి, శ్రీరంగడు, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



వినతిపత్రాలు స్వీకరిస్తున్న టీడీపీ ఇంచార్జీ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామ ప్రజలు తమ సమస్యలు గురించి టీడీపీ ఇంచార్జీకు వినతిపత్రాలు సమర్పించారు. టీడీపీ ఇంచార్జీ ప్రజలు ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

# ఎస్సీ సీలింగ్ భూ పంపిణీ అక్రమాలపై విచారణ



మాట్లాడుతున్న ఆర్డీఓ నరసింహులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె మండలంలో 2016 – 2017వ సంవత్సరంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వార ఎస్సీ సీలింగ్ ల్యాండ్ పంపిణీపై అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో శుక్రవారంనాడు డోన్ ఆర్డీఓ నరసింహులు, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి.ఎస్ తులసీ దేవిలు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ 2016 – 2017వ సంవత్సరంలో బనగానపల్లె మండలంలోని జంబులదిన్నె, తమ్మడపల్లె, ఇల్లూరు కొత్తపేట గ్రామాలలో 29 మంది ఎస్సీ మహిళా లబ్దిదారులకు ఎ 30.50 సెంట్ల భూమి ఎస్సీ కార్పోరేషన్ ద్వార ల్యాండ్ సీలింగ్ భూమిని కొనుగోలు చేసి ఎస్సీ మహిళా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. జంబులదిన్నె గ్రామంలో 18మంది లబ్దిదారులకు ఎ.18.29 సెంట్లు భూమిని పంపిణీ చేశారు. ఈ భూమిపై లబ్దిదారులు వ్యవసాయానికి పనికిరాక తమకు ఒకభూమి చూపించి మరోభూమి రిజిస్ట్రేషన్ చేయించారని మార్కెట్ ధర కంటే 500 రెంట్లు అధికంగా చెల్లించి భూమిని కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడినట్లు లబ్దిదారులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ భూమి వ్యవసాయానికి పనికిరాదని వాగులు, వంకలు ఉన్నాయని భూమిని అభివృద్ధి చేసి ఇవ్వాలని మరోచోట భూమిని ఇవ్వాలని ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. జంబులదిన్నె గ్రామంలో భూమిపై విచారణ చేయగా భూమి మొత్తం వంకలో ఉందని వ్యవసాయానికి పనికిరాదని తెలిపారు. అప్పట్లో ఎకరానికి 6లక్షల రూపాయలకు కొనుగోలు చేశారని ఈ అక్రమాలపై విచారణ చేసి కలెక్టర్‌కు ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. తహశీల్దార్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్యాధికారులకు శిక్షణ

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** నగరంలోని మెడికల్ కాలేజీ లెక్చరర్ గ్యాలరీలో అసంక్రమిత వ్యాధులపై ఎన్‌సిడి 4.0 క్యాన్సర్ వ్యాధి నివారణపై పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శాంతికళ, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. ప్రసాద్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండడం వలన ఈ వ్యాధిని అరికట్టవచ్చున్నారు. తొలి దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే ఈ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్న వారిని కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రికి ప్రతి మంగళ, గురువారాలు ఓపి నెంబర్ 222కు పంపాలని తెలిపారు. మానవ శరీరంలో గోళ్లు, వెంట్రుకలకు తప్ప మిగిలిన అన్ని భాగాలకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని తెలిపారు. శరీరంలో కణజాలం తన రూపాన్ని మార్చుకుని విస్తృతంగా పెరగడాన్ని క్యాన్సర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడి డా. సుధారాణి, డా. సింధియా శుభప్రద , డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, డా. మహేశ్వర ప్రసాద్, డా. విజయ భాస్కర్, డా. మంజూష, వైద్యులు వెంకట నబ్బి నాగరాజు, సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. రఘు, డెమో శ్రీనివాసులు, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు పద్మావతి, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్, ఎన్‌సిడి ఏపి డమాలజిస్ట్ వేణుగోపాల్, ఆర్‌కెఎస్‌కె కన్సల్టెంట్ మల్లికార్జున, ఫైనాన్స్ కన్సల్టెంట్ అరుణ, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న డా. శాంతికళ, హాజరైన వైద్యులు



# వ్యవసాయ రంగంలో విస్తృత అవకాశాలు



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** నేటి వ్యవసాయం రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మండల వ్యవసాయ, దికారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు స్థానిక పొలాల్లో సాగు చేసిన ఉల్లిపంటను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ ఆధునిక, సాంకేతికలతో సాగు చేసే ఉల్లిపాయ పంటను విత్తనం నాటిన మొదలుకొని పంట కోత వరకు జరిగే వివిధ దశలను వారికి వివరించారు. వీటిని ప్రత్యక్షంగా చూపించారు. పంటలు పండించడమే కాకుండా అందులో పరిశోధన, ప్రకృతి వ్యవసాయం వంటి విస్తృత అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల వెంట ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అగ్రికల్చర్ ట్రైనర్ హుసేన్‌వలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** 70వ వసంతంలోకి అడుగుపెడుతున్న పద్మవిభూషన్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. తెలుగు చిత్రపరిశ్రమలో తన నటనతో అంచెలంచెలుగా ఎదిగిన నట శిఖరం చిరంజీవి అని ఇదే అభిమానులను స్వచ్ఛంద సేవా కార్యక్రమాలవైపు నడిపిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి చిరంజీవి అని ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మంత్రి ఆకాంక్షించారు.

సూర్య www.suryaa.com



# చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయండి

**ట్రాన్స్కో ఏ ఈ కృష్ణయ్య కలిసిన చేనేత కార్మికులు**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలో ఉన్న చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింపజేయాలని ట్రాన్స్కో ఎఇ కృష్ణయ్యకు జాతీయ చేనేత ఐక్యవేదిక నాయకులు ఉప్పుసుబ్బరాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత పరిశ్రమలకు తోడ్పాటు నివ్వాలన్న ఉద్దేశంతో చేనేతలకు నెలకు రెండు



ట్రాన్స్కో ఏఈ కి దరఖాస్తులు అందజేస్తున్న దృశ్యం

వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని పలువురు చేనేత కార్మికులు ట్రాన్స్కో ఏ ఈ కార్యాలయంలో ఏఈ కృష్ణయ్యను కలిసి వినత పత్రం అందజేసి వారి దరఖాస్తులను ఆయనకు ఇవ్వడం జరిగింది. ఏఈ కృష్ణయ్య వెంటనే స్పందించి వారి దరఖాస్తులను పరిశీలించి ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులు మోహన్ రావు రామయ్య ఉప్పు నారాయణ చంద్రశేఖర్ మోహన్ శంకర్ తదితరులు ఉన్నారు.

# ఆదోనిలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేయండి

**-నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు డిమాండ్**



**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోనిలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేయాలని ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్ – నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు, ఆదోని డివిజన్ అధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పశ్చిమ కరువు ప్రాంతమైన ఆదోని ప్రాంతంలో మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయితే ఇక్కడి పేద ప్రజలకు ఉచితంగా మంచి వైద్యం అందుబాటులోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. అయితే ఆదోనికి ప్రభుత్వ మెడికల్ కాలేజీని దూరం చేయడమే కాకుండా భవిష్యత్తులో ఈ ప్రాంత పేదలకు వైద్యం దక్కకుండా దాన్ని ప్రైవేటుపరం చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 2024–2025లో ఇక్కడ తరగతులు ప్రారంభమవ్వాలి. ఫేజ్ –2లో నిర్మిస్తున్న ఐదు మెడికల్ కళాశాలలో ఆదోని అందులో ఒక్కటిగా ఉందన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీ నిర్మాణం ఆగిపోయిందన్నారు. పేద, మధ్యతరగతి పిల్లలకు వైద్య, విద్యను దూరం చేస్తూ దాన్ని ప్రైవేటుపరం చేయాలని చూస్తే ఆ నష్టం పేద ప్రజలమీదే భారం పడుతుందన్నారు. ఆదోనిలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటయితే..450పడకలతో 24/7 ఈ ఆసుపత్రి నిరంతరం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. దీనితో పాటు ప్రతి విభాగానికి స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, దాదాపు 6 నియోజకవర్గాల నుంచి పేద ప్రజలు వైద్యం కోసం ఆదోనికి వస్తారన్నారు. అంతేకాకుండా ఇక్కడి విద్యార్థులు చదువుకుని భవిష్యత్తులో డాక్టర్లుగా మారుతారని తెలిపారు. మెడికల్ కళాశాలకు అనుసంధానంగా పట్టణంలో ఏరియా ఆసుపత్రి, డీఈఐసీ, ఎంసీహెచ్ లాంటి ఆసుపత్రుల పరిధిలు కూడా పెరుగుతుందన్నారు. ప్రజా రవాణా పెరిగి చిన్న చిన్న వ్యాపారాలు వృద్ధిలోకి వస్తాయని, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ముజీబ్ బాషా, జాయింట్ సెక్రెటరీ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో గణనీయ ప్రగతి సాధించిన కర్నూలు జిల్లా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** కర్నూలు జిల్లా పారిశ్రామిక రంగంలో గణనీయమైన ప్రగతి సాధించిందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బిజినెస్ రీఫార్మ్స్ యాక్షన్ ప్లాన్–2024పై పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లో 5వేల ఎకరాల విస్తీర్ణంలో జైరాజ్ ఇస్పాత్, రిలయన్స్, అగస్త్యా, డ్రోన్స్ హబ్ వంటి ప్రధాన కంపెనీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టులు అమలులోకి వచ్చిన తర్వాత వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని



హాజరైన అధికారులు, పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులు

వివరించారు. పారిశ్రామిక హబ్‌కు నీటి సరఫరా పనులు 80శాతం పూర్తయ్యాయని రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతోందన్నారు. రాష్ట్ర మంత్రిగా టీజీ భరత్ ఉన్నందున జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తోందని కలెక్టర్ తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేస్తున్నామన్నారు. పారిశ్రామిక సంస్థలు ఫోన్, ఐవిఆర్ఎస్ వాట్సప్ ద్వారా అడిగే ప్రశ్నలకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ జవహర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విజయవాడ) ఆధ్వర్యంలో ప్రసంజిత్ దేబ్(కేపిఎంజి కన్సల్టెంట్) పారిశ్రామికవేత్తలకు సింగిల్ డెస్క్ పోర్టల్ వినియోగం, ఫీడ్ బ్యాక్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, డిడి గ్రౌండ్ వాటర్ శ్రీనివాసులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, జైరాజ్ ఇస్పాత్, జియో మైసూర్, రిలయన్స్, అగస్త్యా సంస్థల ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్, అగ్నిమాపక, రిజిస్ట్రేషన్ శాఖ అధికారలు పాల్గొన్నారు.

# వీధి కుక్కలను నియంత్రించడంలో విఫలమైన ఆళ్లగడ్డ మున్సిపాలిటీ

**ఏ బి సి ప్రోగ్రాం అమలు చేయకుండా ప్రజల ప్రాణాలను వీధి కుక్కలకు వదిలేసిన ఆళ్లగడ్డ మున్సిపాలిటీ**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ఆవరణలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల సంఖ్యను నియంత్రించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల జిల్లా నాయకులు జాఫర్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో, చుట్టుప్రక్కల ప్రాంతాలలో కుక్కల సమస్య విపరీతంగా పెరిగిపోయిందని, ఎక్కడ చూసినా ఏ సందులో చూసినా విపరీతంగా కుక్కలు విచ్చలవిడిగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను,వృద్ధులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నాయని, గతంలో ఎంతో మంది పిల్లలు వీధి కుక్కల బారినపడి రేబిస్ తో చనిపోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఏ బి సి ప్రోగ్రామ్ చేయడంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందన్నారు. మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం నాయకులు పెనం సుధాకర్ మాట్లాడుతూ కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయడంలో కూడా మున్సిపల్ అధికారులువిఫలమయ్యారని ఇప్పటికైనా స్థానికమున్సిపల్ అధికారులు చొరవ తిసుకొని ఏబీసీ ప్రోగ్రాము నిర్వహించి కుక్కల సంఖ్యను పెరగకుండా చూడాలన్నారు. సిపిఎం జిల్లా నాయకులు రామ చంద్రుడు, యస్ డిపిఐ ఆళ్లగడ్డ అసెంబ్లీ అధ్యక్షులు ముక్తార్ మరియు ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాలు భాషాలుమాట్లాడుతూ ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో వెంటనే కుక్కల జనాభాలను నియంత్రించే ప్రోగ్రామ్ గురించి చర్చించి ఆగిపోయిన పనులను వెంటనే మొదలుపెట్టి ఆళ్లగడ్డ ప్రజలు కుక్క కాటు బారిన పడకుండా చూడాలని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్‌ను డిమాండ్ చేశారు. వీధి కుక్కలు ఎక్కువగా పెరగకుండావెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయంలో శ్రద్ధ చూపాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు పి ఓబులేసు, గుర్రం సామేలు, నాగళ్ళ కరుణాకర్, మేకల యేసు, బండి విజయకుమార్, అడ్వకేట్ గౌస్మొద్దిన్ ,ఫక్రుద్దీన్, ఎస్డిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మంచి సాంప్రదాయంతో వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలి



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మంచి సాంప్రదాయంతో వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని కృష్ణగిరి ఎస్సై జి.కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గ్రామాల నుండి తరలి వచ్చిన గ్రామ నాయకులకు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక విగ్రహం ఏర్పాటు నుండి నిమజ్జనం వరకు జరిగే కార్యక్రమాలను ఆయన వివరించారు. వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొనే వారు ముందుగా ఎలక్ట్రికల్ షాట్‌సర్క్యూట్ జరుగకుండగా చూసుకోవాలన్నారు. ఇంకా పలు జాగ్రత్తలను ఆయన వివరించారు. నిర్ణీత గడువులోగానే ప్రశాంతంగా నిమజ్జనం జరిగే చూసుకోవాలని వినాయక కమిటీ ఆర్గనైజర్స్‌కు ఆయన తెలిపారు. ఊరేగింపు జమయంలో ఎవరైనా గొడవలకు దిగితే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు. ఏఎస్ఐ ఉమ్లానాయక్,పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీ కాళికామాత అమ్మవారి ఆలయంలో విశేష పూజలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్‌లో వెలసిన శ్రీ కాళికామాత అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ కాళికా మాత అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఅర్చకులువిల్లనూరుచంద్రశేఖర్ ఆచారి ఆధ్వర్యంలో శ్రీ చక్ర పూజలను నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారి శ్రీ చక్రానికి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళికామాత ఆలయ మహిళ కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అనురాధ, ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# సత్వరమే ప్రజాసమస్యలు పరిష్కారించాలి

**-మండల స్థాయి రెవెన్యూ పిజిఆర్ఎస్ పాల్గొన్న ఆర్డిఓ వెల్లడి**



ప్రజా వినతులను స్వీకరిస్తున్న ఆర్డిఓ కిడారి సందీప్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సత్వరమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆర్డిఓ కిడారిసందీప్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలో మండల స్థాయి రెవెన్యూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నా ఆర్డిఓ ప్రజలనుండి వినతులను స్వీకరించారు. అనంతరం పిజిఆర్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి దరఖాస్తునునాణ్యతతో పరిశీలించి నిర్ణత సమయంలో పరిష్కరం చూపాలని రెవెన్యూ సిబ్బందికిసూచించారు. ఈకార్యక్రమానికి ఎక్కువగా జాయింట్ ఎల్పిఎం,ఆన్లైన్,మ్యుటేషన్, చుక్కల భూమి వంటి సమస్యలతో మొత్తం మండల వ్యాప్తంగా 145 దరఖాస్తులు వచ్చాయని మండల తహాశీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్డిఓ కిడారి సందీప్ కుమార్,డిఐ.సుబ్బారాయుడు, తహాశీల్దార్ వెంకటలక్ష్మి,ఎంపీడీఓ రాణెమ్మ,డిప్యూటీ తహాశీల్దార్ పురుషోత్తమ్ముడు,రీసర్వే డిటి వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ నాగభూషణం, వీఆర్‌ఓలు,వీఎస్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** కర్నూలు నగరంలోని కార్మిక శాఖ కార్యాలయంలో శుక్రవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. గతంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీస్‌లో ఏఓగా పనిచేసిన బాలు నాయక్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తిరుపతిలో పట్టుబడ్డాడు. బాలునాయక్‌ను పట్టుకున్న ఏసిబి అధికా రులు రాష్ట్రంలో ఆయన పనిచేసిన కార్యాల యాల్లో ఏకకాలంలో దాడులు చేశారు. అందులో భాగంగా నగరంలోని చల్లా కాం పౌండ్‌లో ఉన్న కార్మిక శాఖ కార్యాలయం లో కూడా ఏసిబి అధికారులు దాడులు చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం వెంకటరమణ కాలనీలో ఉన్న ఆయన ఇంట్లో కూడా దాడులు నిర్వహించారు. అయితే సోదాల్లో ఎంత దొరికిందన్న విషయం ఏసిబి అధికారులు త్వరలో తెలియజేస్తామన్నారు.

# శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి పల్లకీ సేవ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పల్లకి సేవను నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారంనాడు వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారంనాడు అమ్మవారి పల్లకి సేవను నిర్వహించడం ఆనవాయితి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో అలంకరించి వేద మంత్రోచ్ఛర నడుమ పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు ఆలయ నిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారి పల్లకి సేవ దృశ్యం

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడండి

**ఎరువుల గోడౌన్ తనిఖీ చేసిన తహశీల్దార్ రవి**



**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :** తుగ్గలి మండలంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని తహశీల్దార్ రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గదిలో ఎరువుల గోడాను ఆయన తనిఖీ చేశారు. మండలానికి ఇంతవరకు రైతులకు వచ్చిన యూరియా మందుల వివరాలను, అందించిన రైతుల వివరాలు, డిబిరి వివరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన ఎరువులను కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులు సూచించారు. అదేవిధంగా రైతులనాన్ యూరియాను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన వారికి సూచించారు. మండల వ్యవసాయ అధికారి సురేష్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

# పాడి రైతులు హెల్త్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న ఏ డి ఏ హెచ్ వెంకటేశ్వర్లు

**పాములపాడు, మేజర్‌న్యూస్ :** రైతులు అనిమల్ హెల్త్ కార్డ్సను సద్వినియోగం చేసుకోవాలని ఏ డి ఏ హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు ఐదు మంది రైతులకు పిఎం కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేశారు. వీటి ద్వారా బ్యాంకులో తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చునని తెలియజేశారు. అనంతరం అనంతరం మండలంలోని రుద్రవరం, చెలిమిళ్ళ గ్రామాల్లో పర్యటించి పాడి రైతులతో మాట్లాడారు. వైద్య సేవల పై ఆరా తీశారు. వెయ్యదూడలు పుట్టడానికి ఇచ్చిన ఎద సూది వల్ల మేలు జాతి దూడలు జన్మించాయని చెబుతూ ఆదూడను పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ భాస్కర్ సిబ్బంది ఉన్నారు.

# నిబంధనల ప్రకారం ఉత్సవాలను చేసుకోవాలి



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై సురేష్

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్సై సురేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాకమయ్య ఏర్పాటు చేసే భక్తులు నియమ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ విగ్రహాలు వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. విగ్రహాల వద్ద శబ్దాలు వచ్చే టపాసులను, యంత్ర పరికరాలను వాడరాదు అన్నారు. పోలీసు నిబంధనలు ప్రకారం అనుమతి పొంది విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతికమిటీ,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# నలుగురు గ్రామ కార్యదర్శుల నాయామకం

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండలంలో నలుగురు గ్రామ కార్యదర్శులను ప్రభుత్వం నియమించింద ని ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్ అన్నారు. డోన్ నుండి వచ్చిన బి.చక్రవర్తికి కటారుకొండకు,ఆస్పరి నుండి వచ్చిన డి.సాయికుమార్‌కు ఆలంకొండకు ,డోన్ నుండి వచ్చిన ఏ.ఉదయకిరణ్‌రెడ్డి చిట్యాలకు,కర్నూలు నుండి వచ్చిన జి.సుజాతను లక్కసాగరానికి నియమించామని ఆయన తెలిపారు.కృష్ణగిరి మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా 16 మంది గ్రామ కార్యదర్శులను నియమించిందని పేర్కొన్నారు.ప్రభుత్వం నియమించిన నలుగురు గ్రామ కార్యదర్శులకు గ్రేడ్5 నుండి గ్రేడ్4కు పదోన్నతి పొందారని ఎంపిడిఓ తెలిపారు.

# సిపిఎస్ అమలు పరచాలి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 1 2004 తరువాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ అమలు లోకి తేవాలని యుటిఎఫ్ జిల్లా కన్వీనర్ డెన్ని జాన్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 2004 అమల్లోకి వచ్చింది కాని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఇచ్చిన నోటిఫికేషన్ లో సిపిఎస్ విధానం గురించి లేకపోవడం అంతే కాక మెరిట్ లిస్ట్, సెలక్షన్ లిస్ట్ అన్ని సెప్టెంబర్1, 2004 కు ముందే ప్రకటించడం జరిగింది కాని అప్పటి ప్రభుత్వ జాప్యం కారణం గా నియామకాలు ఆలస్యం అయ్యాయి అలా జరిగిన వారికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింప చేయాలనీ ఈ నెల25న 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫోరమ్ ఆధ్వర్యంలో విజయవాడ లో తలపెట్టిన మహాధర్నా ను విజయవంతం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో జిల్లా కన్వీనర్ జాన్సన్ పిలుపు ఇచ్చారు.

# ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు నిర్వహించాలి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలను నిబంధనలకు అనుగుణంగా ప్రశాంతంగా నిర్వహించాలని బండిఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని డిజె సౌండ్స్ యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటి వారు ఆన్‌లైన్ విధానం ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. అంతే కాకుండా అనుమతులు లేకుండా ఉత్సవాలను నిర్వహించరాదని అన్నారు. వివాదాలకు కారకులైన వారిపైన శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉత్సవాలలో డిజె సౌండ్స్ నిర్వహించే వారి పైన బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# గ్రామాల్లో పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ..ఎండిఓ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పారిశుధ్యం పైప్రత్యేకశ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు మురుగు నీరు, తొలగించి దోమల వ్యాప్తి లేకుండా చర్యలు తీసుకునేలా గ్రామ సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ ఎండిఓ నూర్జహాన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఓబులంపల్లి గ్రామంలో గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పారిశుద్ధ పనుల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులపై మెరుగైన సేవలందించాలని, శానిటేషన్, సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో మురుగు నీరు ,నీటి నిల్వలు లేకుండా చూడాలని దోమల నివారణకు మందులు స్ప్రే పిచికారి చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లపై మురికి నీరు లేకుండా తొలగించి, దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్‌చల్లి,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. శానిటేషన్ గ్రామ సచివా లయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈఓఆర్డి అపోలో, పంచాయతీ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, టిడిపి నాయకులు గౌరు వెంకటరామిరెడ్డి, ఇంజ నీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఓబులంపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న ఎండిఓ

# దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలి

**దివ్యాంగుల పెన్షన్ పొందుటకు అనర్హులుగా పేర్కొన్న వారికి రీ-వెరిఫికేషన్ ఆప్షన్ తప్పకుండా ఇవ్వాలి**

**-నంద్యాల డి సి సి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** దివ్యాంగుల పెన్షన్లను వెంటనే పునర్ధరించాలని, దివ్యాంగులపెన్షన్ పొందుటకు అనర్హులుగా పేర్కొన్న వారికి రీ–వెరిఫికేషన్ ఆప్షన్ తప్పకుండా ఇవ్వాలని నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిని పక్కన పెట్టి దివ్యాంగుల వృద్ధుల పెన్షన్ తొలగించే ప్రధాన అజెండాగా ముందుకు పోతుంది చేతులు కాళ్లు సక్రమంగా లేని వారిపై ప్రభుత్వం ప్రతాపం చూపటం బాధాకరమన్నారు. దివ్యాంగులందరికీ పెన్షన్లు పునరుద్ధరించాలని, ఓట్లు వేసి గెలిపిస్తే దివ్యాంగులను కూటమి ప్రభుత్వంరోడ్లపై కూర్చోబెట్టారని, దివ్యాంగులపై ప్రభుత్వం కక్ష కట్టినట్లు వ్యవహరిస్తుండడం చాలా దారుణం ఉన్నారు. దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని లక్ష్మి నరసింహ యాదవ్ అన్నారు రీ వెరిఫికేషన్ తనిఖీ గతంలో 30% వైకల్యం ఉంటే రివ్యూ వెరిఫికేషన్ 40 శాతం కంటే తక్కువ ఇవ్వడం దివ్యాంగుల మెడికల్ బోర్డు సదరం "రీ వెరిఫికేషన్" క్యాంపుల ద్వారా పెన్షన్లను పొందుటకు అనర్హులుగా పేర్కొని నోటీసులను జారీ చేయడం జరిగింది, వెరిఫికేషన్" క్యాంపుల ద్వారా చాలా మంది ఫేక్ దివ్యాంగులను గుర్తించి వారి పెన్షన్లు తొలగించడం హర్షం చదగ్గ విషయం అయినప్పటికీ ఇదే రీ–వెరిఫికేషన్ ముసుగులో సంబంధిత వైద్యాధికారులు చాలా మంది అర్హులైన దివ్యాంగులను కూడా అనర్హులుగా పెన్షన్లు పొందుటకు పేర్కొనడం చాలా భాధకరమైన విషయం అని ఇది ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వమైన ఎన్డీఏ కూటమికి మచ్చ అని తెలియజేశారు.కావున ఇప్పటికైనా సంబంధిత సీఎం చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ బాబు తక్షణమే అనర్హులుగా పేర్కొన్న దివ్యాంగులకు తక్షణమే రీ–వెరిఫికేషన్ ఆప్షన్ ఇచ్చి మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి పెన్షన్లు పొందుటకై అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లోని దివ్యాంగులందరిని ఏకం చేసి ఛలో అమరావతి కూడా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగలింగము, సలాం రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ హుస్సేన్ ధనుంజయ్ రమణ పాల్గొన్నారు.



# స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్**

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా జయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పాణ్యం మండలంలోని భూపనపాడు గ్రామంలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి విష్ణు చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వమిత్వ సర్వే కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు అందరు సమన్వయంతో పని చేసి ఈ నెల 31వ తేదీలోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు బృందాలుగా ఏర్పడి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ఆగష్టు 1వ తేదీ నుంచి సర్వే జరుగుతోందని నంద్యాల జిల్లాలో 118 గ్రామాలలో స్వమిత్వ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా సర్వే టీమ్స్ పెంచి ఆగష్టు 31వ తేదీలోపు సర్వే వల్ల ఎటువంటి ఎన్క్రోచ్మెంట్ సమస్యలు ఉండవని అన్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత ప్రతి ఒక్కరికి ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



సర్వే మ్యాప్‌ను పరిశీలిస్తున్న జెసి

# అనుమతులు లేకుండా గరుసు తరలిస్తే చర్యలు తప్పవు..

**– మట్టి మాఫీయాకు హెచ్చరిక – సూర్య ఏఫెక్ట్**

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండల పరిధిలోని గ్రామాల్లో అనుమతులు లేకుండా గరుసు, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ రమేష్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రమేష్ రెడ్డితోపాటు సిఐ గంగాధర్ కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల పరిధిలోని చిగిలి గ్రామంలో అనుమతులు లేకుండా ఎర్రకొండలో ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా గుంతలు ఉండడం వలన పిల్లల ప్రాణాలకు దారి తీశాయన్నారు. అక్రమ గుంతలపైన మట్టి మాఫీయా అనే కథనాన్ని సూర్య దినపత్రికలో ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఈ శీర్షికను స్పందించిన అధికారులు మాట్లాడుతూ, ముమ్ముందు గ్రామాల్లో ఎక్కడైన గరుసు, ఇసుక ట్రాక్టర్ల ద్వారా తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. ప్రజలు కూడ ప్రభుత్వ అధికారులకు సహకరించి గరుసు, ఇసుక తరలించి గుంతలు పెడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రజలు కూడ అసాంఘీక, మట్టి, ఇసుకపై అధికారుల దృష్టి తీసుకురావాలన్నారు. చిగిలి గ్రామంలో ఆరుగురు పిల్లలు మృతి చెందడం బాధకరమని, వారు లేనిలోటు తీర్చలేమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే కొండల్లో అక్రమంగా తరలించే మట్టి ఇసుకపై ప్రత్యేక నిఘా ఉంచి , అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్

సూర్య





డ్యాం పెద్ద గేట్ల ద్వారా విడుదలవుతున్న నీటి దృశ్యం

## శ్రీశైలం నుంచి సాగర్ వైపు

# కృష్ణమ్మ పరుగులు

- డ్యాం 10 గేట్లు 18 అడుగుల ఎత్తు ఎత్తి..
- ఇన్ ఫ్లో 4,57,237 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 4,86,493 క్యూసెక్కులు
- డ్యాంకు అదనపులైట్లు ఏర్పాటు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణమ్మ పరవళ్ళ తొక్కుతూ నాగార్జున సాగర్ వైపుకు పరుగులెడుతోంది. డ్యాం 10 గేట్ల 18 అడుగుల ఎత్తుకు ఎత్తి 4,21,530 క్యూసెక్కులు రెండు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా64,963 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల, సుంకేసుల,హంద్రీ ప్రాజెక్టుల ద్వారా శ్రీశైల జలాశయానికి 4,57,237 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 882.10 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 199.7354 టీఎంసీలుగా నమోదైంది. కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 30 వేల క్యూసెక్కులు, హెచ్ఎన్ఎస్ఎస్ కు 2,818 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అలాగే కుడి గట్టు జల విద్యుత్ కేంద్రంలో గడిచిన 24 గంటల వ్యవధిలో 29,682 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.020 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,092 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.520 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.

**శ్రీశైలం డ్యాంకు అదనపు లైట్ల ఏర్పాటు :** శ్రీశైలం డ్యాం 10 గేట్ల ద్వారా నాగార్జునసాగర్కు నీటి విడుదల కొనసాగుతోంది. ఇప్పటికే జలాశయం గేట్ల పై భాగంలో త్రివర్ణ పతాకం కలర్లతో లైట్లను జల వనరుల శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. రాత్రివేళ నల్లమల కొండల నడుమ..చిమ్మ చీకట్లలో కృష్ణమ్మ పరవళ్లను జాతీయ జెండా కలర్ల వెలుతురులో చూసి సందర్శకులు మంత్రముగ్ధులవుతున్నారు. సందర్శకులకు మరింత అనుభూతిని పెంపొందించేందుకు అధికారులు శుక్రవారం డ్యాంకు మరికొన్ని లైట్లు అమర్చారు. మరోవైపు శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారి కావటంతో వాహనాల లైట్లతో డ్యాం పరిసర కొండలన్నీ విద్యుత్ కాంతులతో విరజిల్లుతున్నాయి.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**– కమీషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** నగరంలో సెప్టెంబరు 4వ తేదీన జరిగే గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్ సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి వినాయక ఘాట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపటి కంటే మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఇతర శాఖల అధికారులతో మున్సిపల్ సిబ్బంది సమన్వయం చేసుకుని త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. కెసి కెనాల్కు మరమత్తు పనులు, ఘాట్కు పెయింటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, క్రేన్లు, గజ ఈతగాళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం, రహదారులపై ఆక్రమణల తొలగింపు పనులను చేపట్టాలని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలని, గతంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిఎస్పీ బాబు రాజేంద్రప్రసాద్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈ గంగాధర్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, ఏఈ భాను ప్రకాష్, సిఐలు శేషయ్య, హేమంత కుమార్ రెడ్డి, నాగరాజారావు, పార్థసారథి, ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, ఆర్అండ్బి డిఈ ఫణిరామ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్, గోరంట్ల రమణ, రంగస్వామి, గిరిరాజు వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**అవుకుమేజర్,న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శ్రీకృష్ణ భగవానుడి బ్రహ్మోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ప్రతిమను శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారంనాడు అవుకు పట్టణంలోని మార్కెట్ వీధిలో గడేకారి జయ నాగేంద్ర ప్రసాద్ ఇంటి వద్ద వేప చెట్టు కింద వేదిక వద్ద నిర్మించారు. ప్రతిరోజు ఉదయము సాయంత్రం నిత్య పూజలు, భగ వద్గీత శ్లోక పారాయణము చేస్తున్నారు. ఏడవ రోజు శుక్రవారము శ్రీకృష్ణుని ప్రతిమను గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన ఈ గ్రామోత్సవం పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభంగా జరిగింది ఈ గ్రామోత్సవంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముగిసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞాన వేదిక అవుకు కమిటీ సభ్యులు నరేంద్ర, జయ నాగేంద్రప్రసాద్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తులను అలరించిన అమ్మవారి ప్రత్యేక అలంకారం



**మహానంది, మేజర్న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారి ప్రత్యేక అలంకారం భక్తులకు కనువిందు చేస్తూ అలరించింది. శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ వేదమంత్రాలతో అర్చకులు ప్రకాశం శర్మలు అమ్మవారికి పంచామృతాభిషేకాలను, సహస్ర నామార్చన పూజలను నిర్వహించారు. భక్తుల నుంచి సేకరిం చిన పలు రకాల పండ్లను దండలుగా కూర్చి అమ్యవారికి విశేషంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి అష్టావిధ మహా మంగళ హారతులు ఇచ్చి భక్తులకు దర్శనం కల్పించారు. పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు శ్రీ కామేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్నారు.



## క్రీడాకారులు రగ్బీ క్రీడలో ప్రతిభ చాటాలి

**– మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**




క్రీడాకారిణిని సన్మానిస్తున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** క్రీడాకారులు రగ్బీ పోటీల్లో ప్రతిభ చాటాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఈ నెల 9, 10వ తేదీల్లో బీహార్లో జరిగిన ఏషియా అండర్20 రగ్బీ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని పతకం సాధించిన రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణి అక్షయను శుక్రవారం టీజీ వెంకటేష్ తన కార్యాలయంలో అభినందించి శాలువాతో సన్మానించి నగదు ప్రోత్సాహక బహుమతిని అందచేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కాంస్య పతకం సాధించడం ద్వారా అక్షయ రాష్ట్ర పేరు ప్రతిష్టలను పెంచిందన్నారు. క్రీడాకారిణి అక్షయ మరిన్ని విజయాలు సాధించి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. తన ప్రతిభను గుర్తించి అభినందించిన టీజీ వెంకటేష్కు అక్షయ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రగ్బీ క్రీడా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి సురేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకుడు చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రా-స్వచ్ఛాంధ్రా విజయవంతం చేయాలి




మాట్లాడుతున్న కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్న్యూస్ :** జిల్లా అంతటా నేడు జరిగే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ డివిజన్, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాన్సూన్ హైజీన్ థీమ్తో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో నీటి తొలగింపు, దోమల నివారణ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ప్రజల నుండి ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చే అభిప్రాయాలు సానుకూలంగా ఉండేలా పనులు చేయాలన్నారు. కలెక్టర్ సూచనల ప్రకారం శనివారం జిల్లాలో ర్యాలీలు, అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మెరుగైన సేవలు అందిస్తున్న వారికి అక్టోబరు 2న రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రధానం చేస్తుందని తెలిపారు. అలాగే పలు విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరించనున్నామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్లో జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యాం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**– సిఎం చంద్రబాబును కలిసి విన్నవించిన ఎమ్మెల్యే గౌరు చరిత**



సిఎం చంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్న్యూస్ :** పాణ్యాం నియోజకవర్గ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించి నిధులు కేటాయించాలని పాణ్యాం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. శుక్రవారం అమరావతిలోని సిఎం చాంబర్లో సిఎం చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిసి పాణ్యాం నియోజకవర్గ సమస్యలు విన్నవించారు. గోరుకల్లు రిజర్వాయర్ మరమత్తులకు నిధులు కేటాయించినందుకు సిఎం చంద్రబాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అలగనూరు రిజర్వాయర్ మరమత్తులకు, కల్లూరు అర్బన్ 16వార్డులకు ప్రకటించిన రూ.50కోట్ల నిధులు కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో డ్రోన్ సెమీ కండక్టర్, ఈవి పరిశ్రమల ఏర్పాటుకు సహకారం, పాణ్యాం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందచేశారు.

## సిఎం చంద్రబాబును కలిసిన విశ్వబ్రాహ్మణ ఛైర్మెన్ పార్వతమ్మ



సిఎం చంద్రబాబుతో ఛైర్మన్ పార్వతమ్మ

**కల్లూరు, మేజర్న్యూస్ :** ఇటీవల రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన పార్వతమ్మ శుక్రవారం అమరావతిలో సిఎం క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, పార్వతమ్మలు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలని చంద్రబాబు పార్వతమ్మకు సూచించారు.